www.prepp.in

Prepp
Your Personal Exams Guide

Andhra Pradesh Public Service Commission

# APPSC AEE'S EXAM

## GENERAL STUDIES

Written Test held on 11.12.04

1. **పాన్ మసాలా, గుట్కా వాడకాన్ని 5 సంవత్సరాల పాటు నిరోధిస్తూ ఇటీవల రెండు రాష్ట్రాలు చేసిన చట్టాలను రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు కొట్టి పారేసింది. ఆ చట్టాలను చేసిన రాష్ట్రాలు ఏవి? ( )**
   1) ఉత్తర ప్రదేశ్ మరియు బీహార్
   2) మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్
   3) రాజస్థాన్ మరియు పంజాబ్
   4) కేరళ మరియు తమిళనాడు

2. **భారతీయ జనతాపార్టీ నాయకురాలైన ఉమాభారతి ఇటీవల వార్తలకెక్కడానికి గల ప్రముఖ కారణం ఏది? ( )**
   1) పాదయాత్ర చేయడం వలన
   2) 'తిరంగా' యాత్రను చేపట్టడం వలన
   3) త్రిశూల యాత్రను చేపట్టడం వలన
   4) సతికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టడం వలన

3. **'పల్లెబాట' పథకాన్ని ప్రవేశపెట్టిన దెవరు?( )**
   1) యన్.టి రామారావు
   2) వై.ఎస్. రాజశేఖరరెడ్డి
   3) ఎన్. చంద్రబాబు నాయుడు
   4) నక్సలైట్ నాయకుడు రామకృష్ణ

4. **అంజు బాబి జార్జ్ ఏ రంగంలో ప్రసిద్ధి గాంచింది? ( )**
   1) మోడలింగ్ 2) సినిమా
   3) క్రీడలు 4) జర్నలిజం

5. **యాంట్‌వర్ప్ (Antwerp) పట్టణం దేనికి ప్రసిద్ధి? ( )**
   1) మురికివాడలు 2) వజ్రాల వ్యాపారం
   3) ఓపెక్ (Opec) ముఖ్య కార్యాలయం
   4) కీలకమైన ఓడరేవు

6. **'భారతరత్న' పొందిన మొదటి సినీనటుని పేరేమి? ( )**
   1) అశోక్ కుమార్ 2) రాజ్‌కపూర్
   3) ఎమ్.జి. రామచంద్రన్
   4) ఎన్.టి.రామారావు

7. **'స్పాస్టిక్స్'కు మనం ఎప్పుడూ సహాయపడాలి ఎందుకంటే స్పాస్టిక్ బాలుడు ? ( )**
   1) గ్రుడ్డివాడు 2) మూగ, చెవిటివాడు
   3) మానసిక వికలాంగుడు
   4) కండరాల మధ్య సమన్వయం లేక బాధపడేవాడు

8. **ఈ క్రింది ఉదహరించబడిన సంఖ్యలతో పొంతన ఉన్న సంఖ్యలు ఏవి?**
   **ఉదా : 5, 6, 22 ( )**
   1) 3, 8, 26 2) 7, 9, 48
   3) 4, 8, 2 4) 8, 9, 34

9. **వ్యాధి నిర్ధారణకి డాక్టర్‌కి సంబంధముంది. జడ్జికి ఈ క్రింది వాటిలో దేనితో సంబంధం ఉంది ? ( )**
   1) చట్టం 2) తీర్పు 3) కోర్టు 4) శిక్ష

10. **624 రూపాయలను ముగ్గురు స్నేహితులు $\frac{1}{2}:\frac{1}{3}:\frac{1}{4}$ నిష్పత్తిలో పంచుకుంటే, మూడవ స్నేహితునికి వచ్చిన భాగమెంత? ( )**
    1) 288 రూపాయలు
    2) 192 రూపాయలు
    3) 148 రూపాయలు
    4) 144 రూపాయలు

11. **75 - 6.5 = ( )**
    1) 72.5 2) 6.85 3) 6.85 4) 6

12. **ఒక గాడిద 40 కిలోగ్రాముల బరువును వీపుమీదుంచుకొని చెట్టుక్రింద నిలబడుకొని ఉంది. అది చేయు పనిని లెక్కించండి?( )**
    1) 392 J 2) 40 J 3) 0 J 4) $\sqrt{20}$ J

13. **రోదసి యొక్క ఏ కొననుంచో ఒక నక్షత్రం కాంతిని విరజిమ్ముతూ ఉంది. కాని దాని కాంతి కిరణాలు భూమిని చేరడం లేదు. శాస్త్రీయ వాదన ప్రకారం దానిని మనం ఎలా భావించవచ్చు? ( )**
    1) అసలు నక్షత్రమే లేదు
    2) మనకు కనపడకపోవచ్చు. కాని నక్షత్రం ఉంది.
    3) నక్షత్రం ఉంది అన్నది ఒక ఊహ మాత్రమే
    4) శాస్త్రం తన వికల్పమును ఉపసంహరించుకుంటుంది.

14. **అన్ని సరీసృపాలూ (పాము, బల్లి, మొసలి, ఇత్యాది) గ్రుడ్లు పెడతాయి. గుడ్లగూబలు గ్రుడ్లు పెడతాయి. కాబట్టి గుడ్లగూబలు కూడా సరీసృపాలు, అన్న నిష్కర్ష ( )**
    1) సరైనది
    2) సరి అయినది కాదు
    3) కొంతవరకు సరి అయినది
    4) పైవాటిలో ఏదీ సరికాదు

15. **'BOMBAY' ను 'ANLAZX' అని వ్రాయగలిగితే 'MYSORE' నీ అదే కోడ్ ఉపయోగించి ఎలా వ్రాయవచ్చు? ( )**
    1) NZTPSE 2) LXRNQD
    3) NXRPSD 4) LZTNQF

16. **గడిచిన మిల్లీనియమ్‌లో మహాత్మాగాంధీని గొప్ప భారతీయుడుగా భావించేందుకు కొన్ని వాదనలను క్రింద ఇవ్వడం జరిగింది. వాటిలో అతి చక్కటి సమంజసమైన వాదన ఏది?( )**
    1) గాంధీజీ బలవంతుడైన శత్రువుతో పోరాటం సలిపాడు
    2) స్వదేశీ ఆర్థిక వ్యవస్థ, మరియు జీవన విధానాన్ని ఉద్బోధించాడు.
    3) సత్యాగ్రహాన్ని మరియు అహింసను సమర్థించాడు
    4) భారతీయులకు రాజకీయ ప్రక్రియలో భాగస్వాముల్ని చేసి, వరాధీనులుగా ఉన్నవారిని లౌకికవాదం, ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా కార్యోన్ముఖుల్ని చేసినాడు

17. **ఒక రచయిత తన నవలలో పిల్లుల గూర్చి కొన్ని ప్రతికూల వ్యాఖ్యలు చేశాడు. అందువలన, ఆయనకు పిల్లులంటే ఇష్టం లేదు అని కొంతమంది భావించారు. ఆ భావన తప్పు అని ఈ క్రింది ఏ వాదన చెబుతుంది?**
    1) ఇతర రచయితలకు పిల్లులంటే ఇష్టం ( )
    2) వేరే పెంపుడు జంతువుల మీద కూడ ఆయన ప్రతికూల వ్యాఖ్యలు చేశాడు.
    3) ఆ రచయితకు పెంపుడు పిల్లి లేదు
    4) రచనల్లోని పాత్రలు రచయిత యథార్థ మనోభావాలను ప్రతిబింబిచవు

18. **450లో 30 శాతం ఎంత ? ( )**
    1) 150 2) 135 3) 180 4) 1350

19. **మన దేశపు జాతీయ వృక్షం? ( )**
    1) మామిడి చెట్టు 2) సాల వృక్షం
    3) పైన్ (Pine) వృక్షం
    4) మర్రి మాను

20. **'మేడే' (May Day) అనగా అర్థం? ( )**
    1) సుఖవంతమైన రోజు
    2) ఆనందకరమైన కాలం
    3) ప్రమాదాన్ని సూచించే సంకేతం
    4) నూతన సంవత్సరం

21. **'C'కి తండ్రి 'A'. 'B' కి 'D' తనయుడు. 'A' కి 'E' సోదరుడు. 'D' కి 'C' సోదరి అయితే 'B' కి 'E' తో ఉన్న సంబంధమేమిటి? ( )**
    1) భర్త 2) సిస్టర్ - ఇన్ - లా
    3) బ్రదర్ - ఇన్ - లా 4) కుమార్తె



Prepp Your Personal Exam Guide

**22. C - G - K - O తర్వాత ఏ అక్షరం వస్తుంది?**
1) R 2) M 3) S 4) W ( )

**23. 'థమ్స్ అప్' సిగ్నల్ అర్థమేమిటి? ( )**
1) విజయ సంకేతం
2) 'ఆల్ క్లియర్' సంకేతం
3) ఆనంద సంకేతం
4) ఆహ్వాన సంకేతం

**24. క్రింది ఉన్న నాల్గుటిలో మూడింటిలో చాలా పోలికలు ఉన్నవి. అందువలన వాటిని ఒక గ్రూపుగా భావించవచ్చు. ఈ గ్రూపుకి సంబంధించినది ఏది? ( )**
1) నిమ్మకాయ 2) ఆరంజి పండు
3) టొమాటా 4) కారట్

**25. సుస్మిత గ్రూప్ ఫోటోలోని ఒక స్త్రీని చూపించి, "ఈమె సోదరి తండ్రి నా తాతయ్యకు ఏకైక పుత్రుడు" అని అంది. గ్రూప్ ఫోటోలోని ఆ స్త్రీ సుస్మితకు ఏమి అవుతుంది? ( )**
1) తల్లి 2) అత్త 3) సోదరి 4) కూతురు

**26. కథలో గోరంతను కొండంతలు చేసి చెప్పేదే రూమర్, అది ఎలా మొదలవుతుంది? ( )**
1) నిర్ధారించని ఏదో ఒక ఆధారం నుండి
2) నిర్ధారిత ఏదో ఒక ఆధారం నుండి
3) విరూపీకరణం 4) పైవేవీ కాదు

**27. ఎస్.ఓ.ఎస్. (S.O.S) అనగా ఏమిటి? ( )**
1) గురుత్వ నియమం
2) ఆహ్వాన సంకేతం
3) విపత్తి సంకేతం 4) విజయ సంకేతం

**28. ఒక వికలాంగుడితో నీవు వ్యవహరించినపుడు అతనికి నీవు చేయగల్గిన గొప్ప సహాయం ఏమిటంటే? ( )**
1) అతని పట్ల జాలి చూపడం
2) దానం ఇవ్వడం
3) స్వావలంబన విధానాలను నేర్పించడం
4) పైవేవీ కాదు

**29. ఆరోగ్యానికి, రోగానికి సంబంధమున్నట్లే, సంతోషానికి దేనితో సంబంధముంది? ( )**
1) దుఃఖం 2) తమాషా (fun)
3) తీరిక 4) విశ్రామం

**30. 'జర్మన్ సిల్వర్'లో సిల్వర్ శాతం ఎంత? ( )**
1) 25 శాతం 2) 35 శాతం
3) 45 శాతం 4) పైవేవీ కాదు

**31. భారత రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలు దేని ప్రేరణతో పొందుపరుచబడ్డాయి? ( )**
1) ఫ్రెంచి విప్లవం 2) రష్యన్ విప్లవం
3) యు.ఎన్. చార్టర్
4) అమెరికన్ డిక్లరేషన్ ఆఫ్ ఇండిపెండెన్స్

**32. ఇండియాలో రాజకీయ శక్తికి ముఖ్య మూలం**
1) ప్రజలు 2) రాజ్యాంగం ( )
3) పార్లమెంటు
4) పార్లమెంటు మరియు రాష్ట్ర శాసనసభలు

**33. ఈ క్రింద పేర్కొనబడిన ఏ ప్రాథమిక హక్కును రాజ్యాంగపు గుండె, ఆత్మలుగా అంబేద్కర్ అభివర్ణించాడు? ( )**
1) సమానత్వపు హక్కు
2) మత హక్కు
3) రాజ్యాంగ పరిహార హక్కు 4) ప్రైవసీ

**34. ఎవరు అధికారంలో ఉండగా ప్రాథమిక హక్కుల జాబితా నుండి ఆస్తి హక్కును తొలగించారు? ( )**
1) ఇందిరాగాంధీ 2) చరణ్‌సింగ్
3) రాజీవ్‌గాంధీ 4) మొరార్జీదేశాయ్

**35. ఈ క్రింది పేర్కొన్న రిట్‌లలోని ఏ రిట్‌లో "నీకేమి అధికారం ఉంది" అన్న అర్థముంది?**
1) హెబియస్ కార్పస్ ( )
2) టర్షియొరారి 3) కో వారంటో
4) ప్రొహిబిషన్

**36. ఇండియాలో కోర్టులకున్న న్యాయ సమీక్షాధికారం పరిమితమైనది. ఎందుకంటే?**
1) కార్యనిర్వాహక శాఖ సర్వోచ్ఛమైనది ( )
2) శాసన సభ సర్వోచ్ఛమైనది
3) రాజ్యాంగం సర్వోచ్ఛమైనది
4) జడ్జీలను బదిలీ చేయవచ్చు

**37. భారత రాజ్యాంగం ఈ క్రింది వాటిలో దేనికి దారితీసింది? ( )**
1) బలహీనమైన కేంద్ర ప్రభుత్వం
2) శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వం
3) సాధారణ సమయాల్లో బలహీనంగా మరియు అసాధారణ సమయాల్లో శక్తివంతంగా ఉండే కేంద్ర ప్రభుత్వం
4) పైన చెప్పినవి ఏవీ కాదు

**38. ఈ క్రింది వాటిలో ఏది ప్రాంతీయ పార్టీ అయి ఉండీ, ఒకప్పుడు పార్లమెంట్‌లో ప్రతిపక్ష పార్టీ హోదాను పొందింది? ( )**
1) అస్సాం గణ పరిషత్
2) బహుజన సమాజ పార్టీ
3) తెలుగు దేశం పార్టీ
4) నేషనల్ కాన్ఫరెన్స్

**39. రాజ్యాంగ సమీక్ష కోసం ఎన్.డి.ఎ. ప్రభుత్వం నియమించిన సంఘానికి నాయకత్వం వహించిన దెవరు? ( )**
1) జస్టిస్ ఎమ్.ఎన్. వర్మ
2) జస్టిస్ వెంకటాచలయ్య
3) సుభాష్ కశ్యప్ 4) జస్టిస్ సర్కారియా

**40. కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం యొక్క ప్రముఖ ధ్యేయమేమిటి? ( )**
1) అవసరమున్నవారికి సేవల్ని మరియు వస్తువుల్ని అందించడం
2) వెనుకబడిన తరగతుల సమస్యల్ని పరిష్కరించడం
3) అస్పృశ్యతా నివారణ
4) అభివృద్ధిలో ప్రజలు పాల్గొనేటట్టు చూడడం

**41. పంచాయితీలకు రాజ్యాంగ పరమైన స్థాయిని కల్పించిన సవరణ ఏది? ( )**
1) 42వ రాజ్యాంగ సవరణ
2) 73వ రాజ్యాంగ సవరణ
3) 74వ రాజ్యాంగ సవరణ
4) 43వ రాజ్యాంగ సవరణ

**42. 'ఫోర్త్ ఎస్టేట్' (Fourth Estate) అనే పదం దేనిని సూచిస్తుంది? ( )**
1) తేయాకు తోటలు
2) ఉద్యోగి వర్గం (Bureaucracy)
3) న్యాయ శాఖ 4) వార్తా పత్రికలు

**43. సభ్యుడు కాకపోయినా, పార్లమెంటు కార్యకలాపాలలో పాల్గొనేదెవరు? ( )**
1) ఎలక్షన్ కమీషనర్
2) యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఛైర్మన్
3) సొలిసిటర్ 4) అటార్నీ జనరల్

**44. నైష్పత్తిక ప్రాతినిధ్య విధానం యొక్క గొప్ప ఉపయోగం ఏమిటి? ( )**
1) ఉన్నవారికి మరియు లేనివారికి సమాన అవకాశాల్ని కల్పిస్తుంది.
2) గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సమానావకాశాల్ని కల్పిస్తుంది.
3) అన్ని పార్టీలకు శాసన సభలలో నైష్పత్తిక ప్రాతినిధ్యం కల్పిస్తుంది
4) చిన్న చిన్న పార్టీలు మరియు గ్రూపులు అంతరించిపోతాయి

**45. ఈ క్రింద పేర్కొన్న వాటిలో భారతదేశం యొక్క ఏ రాష్ట్రానికి రెండు రాజధానులు ఉన్నాయి? ( )**
1) హిమాచల్ ప్రదేశ్
2) జమ్ముమరియు కాశ్మీర్
3) సిక్కిం 4) పంజాబ్

**46. ఇండియాలో ఎన్ని అంతర్జాతీయ ఓడ రేవులు ఉన్నాయి? ( )**
1) ఏడు 2) నాలుగు 3) ఆరు 4) ఐదు

**47. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సాగించు 'ఓపెన్ మార్కెట్ ఆపరేషన్' దేనికి సంబంధించినది? ( )**
1) షేర్లను కొనడం మరియు అమ్మడం
2) విదేశీ మారక ద్రవ్యాన్ని వేలం వేయడం
3) సెక్యూరిటీల వ్యాపారం
4) బంగారంకు సంబంధించిన లావాదేవీలు

Prepp
Your Personal Exams Guide

**48. 1990 దశాబ్దంలో భారతదేశంలో సరళీకృత ఆర్థిక వ్యవస్థను రూపొందించినదెవరు?( )**
1) కె. సుబ్రమణ్యం 2) కె.సి.పంత్
3) యశ్వంత్ సిన్హా 4) మన్‌మోహన్‌సింగ్

**49. ఉత్తర ప్రాంతాలలో వర్షపాతం తగ్గుటకు గల ప్రబల కారణం ఏమిటి? ( )**
1) సూర్యునిలో మార్పులు
2) ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఒక తథ్యం
3) వర్షజలం కూడే ప్రాంతంలో చెట్ల నరికివేత
4) భూమధ్య రేఖకు దగ్గరగా నీరు ఆవిరి అయ్యే ప్రాంతాల్లో అడవులు నశించడం వల్ల

**50. ఇండియాలో పదవ పంచవర్ష ప్రణాళిక ఎప్పుడు ఆరంభమయింది? ( )**
1) 2000 2) 2001 3) 2002 4) 2003

**51. "పావర్టీ అండ్ ఫామిన్స్' అన్న గ్రంథ రచయిత ఎవరు? ( )**
1) ఆడమ్ స్మిత్ 2) జె.ఎస్.మిల్
3) అమర్త్యసేన్ 4) శరత్ చంద్ర చటర్జీ

**52. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి అతి తక్కువ శాతం ఉన్న రాష్ట్రం? ( )**
1) కేరళ 2) పశ్చిమబెంగాల్
3) మహారాష్ట్ర 4) పంజాబ్

**53. ఏ భౌగోళిక ప్రాంతంలో ఒక సంవత్సరంలో రెండు సార్లు వర్షాలు పడుతాయి? ( )**
1) చిరపుంజి 2) తమిళనాడు
3) రాజస్థాన్
4) బీహార్ దక్షిణ ప్రాంతం

**54. ఏ ప్రాంతాలను 'కాఫీ భూములు' అని అంటారు? ( )**
1) దక్కను పీఠభూమి దక్షిణ ప్రాంతంలోని కొండ చరియలు
2) గోదావరి లోయ
3) సముద్ర తీర ప్రాంతం
4) హిమాలయ ప్రాంతం

**55. ఈ క్రింది వాటిలో ఏది పునరావర్తితం అవగల (renewable) శక్తిస్రోత? ( )**
1) నీరు 2) పెట్రోలియం
3) యురేనియం 4) బొగ్గు

**56. మెట్ల వ్యవసాయం (Terrace Cultivation) ఎక్కడ ఆచరణలో ఉంది? ( )**
1) ఎడారులు 2) కొండప్రాంతాలు
3) మైదానాలు 4) డెల్టాలు

**57. పన్నుల సంస్కరణల పై కేల్కర్ టాస్క్ ఫోర్స్ చేసిన ఏ సిఫారసు తీవ్ర ప్రతిఘటనకు దారితీసింది? ( )**
1) వ్యవసాయ రాబడి మీద పన్ను
2) వ్యక్తిగత ఆదాయపు పన్ను భారంలో తగ్గింపు
3) గృహనిర్మాణ అప్పుల మీద రాయితీలు
4) ఆదాయపు పన్నుపై స్త్రీలకు ఇచ్చే రాయితీలను నిలుపు చేయడం

**58. 1950 - 1990 మధ్యలో స్కూళ్ళలో, కాలేజీలలో చదివేవారి సంఖ్య విపరీతంగా పెరుగుతూ వచ్చింది. దానికి గల ముఖ్య కారణం? ( )**
1) చదువు హక్కును రాజ్యాంగం ద్వారా ప్రవేశపెట్టడం వలన
2) ప్రభుత్వం అమలు చేయు ఉచిత విద్యా పథకాల వలన
3) జనాభా పెరుగుదల వలన
4) ప్రజలలో జ్ఞానం పెంచుకోవాలన్న ఆసక్తి పెరగడం వలన

**59. తిరుపతి పుణ్యక్షేత్రంలో వెలసిన ఆరాధ్య దేవుని పేరు ఏది? ( )**
1) వేంకటేశ్వరుడు 2) నారాయణుడు
3) రాముడు 4) శివుడు

**60. 'కాంతాపుర' గ్రంథరచయిత పేరేమి? ( )**
1) నీరద్ చంద్ర చౌదరి
2) రాజారావ్
3) ఆర్.కె.నారాయణ్
4) అమితవ్ ఘోష్

**61. సిపాయీల తిరుగుబాటు జరిగిన సంవత్సరం? ( )**
1) 1857 2) 1919 3) 1909 4) 1875

**62. ఎవరి సలహా మేరకు నెహ్రూ రిపోర్టు తయారయింది? ( )**
1) బ్రిటీష్ ప్రభుత్వం
2) భారత జాతీయ కాంగ్రెస్
3) ముస్లిం లీగ్
4) 1928 సర్వపక్ష సమావేశం

**63. స్వాతంత్ర్యోద్యమంలో తలపెట్టవలసిన ఈ క్రింది కార్యక్రమాల్లో ఏది విదేశానికి సంబంధించిన కార్యక్రమం? ( )**
1) చంపారణ్ సత్యాగ్రహం
2) ఖైరా సత్యాగ్రహం
3) సహకార నిరాకరణోద్యమం
4) ఖిలాఫత్ ఉద్యమం

**64. ఈ క్రింది వాటిలో దేవ్ ఆనంద్‌కు సంబంధించినది ఏది? ( )**
1) నాట్యం 2) సంగీతం
3) నాటక రంగం 4) సినిమా

**65. ఆసఫ్ జాహి వంశ స్థాపకుడు ఎవరు? ( )**
1) మీర్ కమరుద్దీన్ 2) నాసిర్‌జంగ్
3) ముజఫర్ జంగ్ 4) సలబత్ జంగ్

**66. 'పంచరత్న కృతుల'ను ఆలపించినది ఎవరు?**
1) శ్యామా శాస్త్రి ( )
2) ముత్తుస్వామి దీక్షితులు
3) త్యాగరాజు
4) ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి

**67. ఎవరి ఆస్థానంలో 'అష్టప్రధానులు' అనే ఎనిమిది మంది గల అద్వితీయ మంత్రిమండలి ఉండింది? ( )**
1) బాలాజీరావ్ 2) శివాజీ
3) కృష్ణదేవరాయలు 4) బాజీరావు

**68. ఈ క్రింది వాటిలో ఏది ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ప్రముఖ ప్రాతిపదిక? ( )**
1) జెంటిల్‌మెన్ అగ్రిమెంటు
2) శ్రీబాగ్ ఒప్పందం
3) సిమ్లా ఒప్పందం 4) లక్నో ఒప్పందం

**69. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు నక్సల్ నాయకుల మధ్య చర్చలు జరిగిన వేదిక ఏది?**
1) వైస్రాయ్‌హోటల్
2) ఆంధ్రప్రదేశ్ రాజభవన్
3) మర్రి చెన్నారెడ్డి మానవవనరుల సంస్థ
4) మంజీరా అతిథి గృహం

**70. ఆంధ్ర మహాసభ 1913లో జరిగిన తన మొదటి సమావేశాన్ని ఎక్కడ నిర్వహించింది?**
1) విజయవాడ 2) రాజమండ్రి ( )
3) బాపట్ల 4) నెల్లూరు

**71. కేంద్ర ప్రభుత్వం చేత పదవీవిముక్తుడు చేయబడి, తిరిగి అదే కేంద్రం చేత పునర్నియోజితుడైన దేశంలోనే మొదటి ముఖ్యమంత్రి ఎవరు? ( )**
1) ఎమ్.జి.రామచంద్రన్
2) ఎన్.టి.రామారావు
3) ఫరూక్ అబ్దుల్లా
4) రామకృష్ణ హెగ్డే

**72. మొట్టమొదటిసారిగా, ఆగస్టు 11, 2004న వైద్యపరిశోధన కోసం మానవ 'క్లోనింగ్'ను ఆమోదించిన దేశం? ( )**
1) బ్రిటన్ 2) యు.ఎస్.ఎ
3) జపాన్ 4) జర్మనీ

**73. రాధా రాణి, రాజా రెడ్డి ఏ రంగంతో సంబంధించిన వారు? ( )**
1) కూచిపూడి నృత్యం
2) భరతనాట్యం
3) కీలుబొమ్మలాట 4) చిత్రలేఖనం

**74. హైదరాబాద్ రాష్ట్రంలో, 1952లో మొట్టమొదటి ప్రజాతంత్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడ్డ వ్యక్తి? ( )**
1) మాడపాటిహనుమంతరావు
2) టంగుటూరి ప్రకాశం పంతులు
3) బూర్గుల రామకృష్ణరావు
4) కొండా వెంకటరంగారెడ్డి

75. **నెల్లూరు జిల్లా, దూబగుంటలో మొదలైన సారాయి వ్యతిరేకోద్యమాన్ని ఆరంభించింది ఎవరు? ( )**
1) జిల్లా కలెక్టర్ 2) రాష్ట్ర గవర్నరు
3) నాన్-గెజిటెడ్ అధికారులు
4) నిరక్షరాస్యులైన గ్రామీణ మహిళలు

76. **భారత రాజ్యాంగం రచించేందుకు రాజ్యాంగ నిర్మాణ సభ తీసికొన్న మొత్తం కాలం ఎంత?**
1) దాదాపు 3 సంవత్సరాలు ( )
2) దాదాపు 4 సంవత్సరాలు
3) దాదాపు 2 సంవత్సరాలు
4) దాదాపు 5 సంవత్సరాలు

77. **ఏ నిబంధనను ఉపయోగించి భారత రాష్ట్రపతి రాష్ట్రంలో అత్యవసర పరిస్థితి లేక (State emergency) రాష్ట్రపతి పాలనను విధిస్తాడు? ( )**
1) 356 2) 360 3) 352 4) 256

78. **సానియా మీర్జాకి సంబంధమున్న రంగం ?**
1) హాకీ 2) టెన్నిస్ ( )
3) చెస్ 4) వాలీబాల్

79. **విశ్వనాథ సత్యనారాయణగారి ఉత్కృష్ట గ్రంథమైన వేయిపడగలను హిందీ భాషలోకి అనువాదం చేసిందెవరు? ( )**
1) ఎ.బి.వాజ్‌పేయి
2) మురళీ మనోహర్ జోషి
3) పి.వి.నరసింహారావు
4) సి.నారాయణరెడ్డి

80. **ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1969 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ప్రారంభమయింది? ( )**
1) పి.వి.నరసింహారావు
2) కాసు బ్రహ్మానందరెడ్డి
3) దామోదరం సంజీవయ్య
4) జలగం వెంగళరావ్

81. **ఆదేశిక సూత్రాలలో దేనినైనా అమలు పరిచేందుకు రాజ్యం తిరస్కరించినపుడు, పౌరుడు దేని ద్వారా న్యాయం పొందుతాడు?**
1) సుప్రీంకోర్టు 2) హైకోర్టు ( )
3) సుప్రీం కోర్టుగాని, హైకోర్టుగాని
4) పై వాటిలో ఏదీ కాదు

82. **ఈ క్రింది వానిలో ఏది కేంద్ర-రాష్ట్ర సంబంధాల సమీక్ష కోసం నియమించ బడింది? ( )**
1) శ్రీకృష్ణ కమిషన్ 2) షా కమిషన్
3) సర్కారియా కమిషన్
4) లెబర్‌హాన్ కమిషన్

83. **భారత రాజకీయ వ్యవస్థను ఎలా అభివర్ణించవచ్చు? ( )**
1) ఫెడరల్ వ్యవస్థ 2) ఏకకేంద్రిక వ్యవస్థ
3) అర్థ సమాఖ్య
4) అర్థ సమాఖ్య మరియు అర్థ ఏకకేంద్రిక వ్యవస్థ

84. **కంప్ట్రోలర్ మరియు అర్థ ఏకకేంద్రిక నియమిత కాలంకు నియమింపబడుతాడు?**
1) 5 సంవత్సరాలు 2) 6 సంవత్సరాలు
3) 3 సంవత్సరాలు 4) 7 సంవత్సరాలు ()

85. **32వ రాజ్యాంగ నిబంధన ద్వారా సుప్రీం కోర్టు దేనిని అమలు చేయుటకు ఉచిత రిట్‌లను ప్రయోగించగలదు? ( )**
1) పార్లమెంటు ఆమోదం పొందిన ఏ శాసనాన్ని అయినా సరే
2) పోలీసు అధికారిని తన ధర్మం నిర్వర్తించమని
3) తొందరగా కేసును తెమల్చమని క్రింది కోర్టుని ఆదేశించేందుకు
4) ఏ ప్రాథమిక హక్కు అములుకైనా

86. **రాష్ట్ర అత్యాయకస్థితి, పార్లమెంటు ఆమోదం పొందినా సరే, ఎంత సమయం తర్వాత అంతమవుతుంది? ( )**
1) 2 నెలలు 2) 6 నెలలు
3) 3 సంవత్సరాలు 4) 14 రోజులు

87. **ఇటీవలి కాలంలో మనం వింటున్న 'జుడిషియల్ ఆక్టివిజమ్', ఏ రంగం మీద అంతగా ప్రభావం చూపలేకపోయింది? ( )**
1) ఎన్నిక సంస్కరణలు
2) అల్ప సంఖ్యాకుల హక్కుల పరిరక్షణ
3) ప్రభుత్వ రంగంలో లంచగొండితనం
4) శ్రామికుల ప్రయోజనాల పరిరక్షణ

88. **భారత సమాఖ్య వ్యవస్థ సక్రమంగా నడిచేందుకు ఏది ముఖ్య ఆధారం? ( )**
1) రాజ్యాంగంలోని వ్యవస్థలు
2) రాజకీయ పార్టీలు పనిచేయు విధానం
3) కొన్ని రాష్ట్రాల శక్తివంతులైన ముఖ్యమంత్రులు
4) కేంద్ర ప్రభుత్వం యొక్క నాయకత్వం

89. **శ్రీకృష్ణ కమీషన్ రిపోర్టు ఏ సమస్యకు సంబంధించింది? ( )**
1) ఇందిరాగాంధీ హత్య
2) ముంబై అల్లర్లు
3) ఆకలి చావులు
4) పశుగ్రాశ గొటాలా (Scam)

90. **ఈ క్రింది వారిలో బెస్ట్ బేకరీ కేసుకు సంబంధమున్న వారి పేరేమి? ( )**
1) మధుమితా శుక్లా 2) జహీరా షేక్
3) నూర్ ఫాతిమా 4) పై వారెవరూ కాదు

91. **రక్తాన్ని గడ్డకట్టించేందుకు ఆవశ్యకమైన విటమిన్ ( )**
1) A 2) C 3) E 4) K

92. **నైరుతి ఋతుపవనాలు ఆవిర్భవించేది? ( )**
1) అరేబియా సముద్రంలో
2) హిందూ మహాసముద్రంలో
3) బంగాళాఖాతంలో
4) పై వాటిలో ఏదీ కాదు

93. **దేనిని కొలిచేందుకు 'కెల్విన్' కొలమానాన్ని ఉపయోగిస్తారు? ( )**
1) ధ్వని 2) వెలుతురు
3) ఉష్ణం 4) పైవేదీ కాదు

94. **టెలివిజన్ కనుగొన్న శాస్త్రవేత్త ( )**
1) పాల్ నిప్‌కో 2) మార్కొని
3) జె.ఎల్.బైర్డ్ 4) లీ డూ ఫారెస్ట్

95. **ఈ క్రింది వానిలో అతి పొడవైన దక్షిణ ద్వీపకల్పనది ఏది? ( )**
1) కృష్ణ 2) కావేరి 3) నర్మద 4) గోదావరి

96. **ఈ క్రింది వానిలో వాతావరణాన్ని తక్కువ కలుషితం చేయు ఇంధనమేది? ( )**
1) బొగ్గు 2) డీసెల్
3) హైడ్రోజన్ 4) కిరోసిన్

97. **'లాఫింగ్ గ్యాస్' అనగా నేమి? ( )**
1) హైడ్రోజన్ పెరాక్సైడ్
2) సల్ఫర్ డయాక్సైడ్
3) నైట్రస్ ఆక్సైడ్
4) కార్బన్ డయాక్సైడ్

98. **పర్వతాన్ని అధిరోహించే వ్యక్తి కొంచెం ముందుకు వంగి నడుస్తాడు. దానికి ముఖ్య కారణం? ( )**
1) జారిపడి పోకుండా ఉండేందుకు
2) వేగం పొందేందుకు
3) అలసటను తగ్గించుకునేందుకు
4) స్థిరతను పెంపొందించుకునేందుకు

99. **ఈ క్రింది వాటిలో ఉత్తమ వేడి ప్రసారితం ఏది? ( )**
1) వెండి 2) రాగి 3) బంగారం 4) ఇనుము

100. **ఈ క్రింది వాటిలో బొగ్గు తరగతికి చెందనిది ఏది? ( )**
1) బిటుమినస్ 2) ఆంత్రాసైట్
3) లిగ్నైట్ 4) లైమోనైట్

101. **ఈ క్రింది వాటిలో వాణిజ్య పంట కానిది ఏది? ( )**
1) బంగాళదుంప 2) పత్తి
3) చెరకు 4) గోధుమ

102. **అత్యంత అధిక వంతు మాంసకృత్తులను కలిగినదేది? ( )**
1) మాంసం 2) గ్రుడ్డు
3) చేపలు 4) సోయాబీన్

**103. జనన మరణ సంఖ్యల మధ్య మరీ వ్యత్యాసం ఉంటే అది దీనికి దారితీస్తుంది? ( )**
1) ఎక్కువమంది వృద్ధులు
2) ఎక్కువ మంది బడిపిల్లలు
3) తక్కువ ఫలవృద్ధీకరణ అనుపాతం
4) తక్కువ పరాశ్రితతా అనుపాతం

**104. ఆహారం దొరకడం కష్టమైనప్పుడు, జీవన క్షేత్రం తగ్గిపోయినప్పుడు, జంతువులు ఆకలితో చావడం తథ్యం, ఈ విపత్తు నుండి మనిషి తప్పించుకోగలడు ఎలా? ( )**
1) వలసలు వెళ్ళి
2) పరదేశాల నుండి వలసలు
3) ఆహారధాన్యాల సాగింపు చేసుకొని
4) (1) మరియు (3) రెండూ

**105. రంగన తిట్టూ వన్యమృగ సంరక్షణ కేంద్రం (మైసూర్) వేటికి ప్రసిద్ధి? ( )**
1) అడవి దున్నలు 2) పులులు
3) మేకలు 4) పక్షులు

**106. మనిషి జీవిత కాలంలో ఎన్ని దంతాలు రెండుసార్లు మొలుస్తాయి? ( )**
1) 4 2) 12 3) 20 4) 28

**107. 'క్యూరీ' దేనికి యూనిట్ (కొలమానం)? ( )**
1) గామాకిరణ శక్తి 2) ధాన్యం
3) రేడియోధార్మిక శక్తి 4) విద్యుత్

**108. 'లవ్ బగ్' అనేది ఒక? ( )**
1) కంప్యూటర్ వైరస్
2) కంప్యూటర్ సాఫ్ట్‌వేర్
3) పర్సనల్ కంప్యూటర్ కంపెనీ పేరు
4) పైవి ఏవీ కాదు

**109. ఈ క్రింది వాటిలో ఏది సౌర కుటుంబం యొక్క లోపలి వలయమునకు చెందినది కాదు? ( )**
1) మెర్క్యూరీ (బుధుడు)
2) శనిగ్రహం 3) భూమి
4) శుక్రగ్రహం

**110. 'గ్రీన్‌హౌస్ ప్రభావం' అనగా? ( )**
1) కృత్రిమ వాతావరణంలో సృష్టించబడిన చెట్లు చేమల మీద పడే ప్రభావం
2) మొక్కలు పర్యావరణం మీద చూపే ప్రభావం
3) వాయుమండలంలోని కొన్ని వాయువులు సౌరశక్తిని గ్రహించి వాతావరణంలో వేడిని ఉండేటట్టు చేయడం
4) మానవ జీవితంపై పర్యావరణ ప్రభావం

**111. డార్విన్ రచించిన ప్రఖ్యాత గ్రంథం పేరు?**
1) ఆలివర్ ట్విస్ట్ 2) ఆరిజిన్ ఆఫ్ స్పీసీస్
3) సోషల్ కాంట్రాక్ట్ 4) ప్లాంట్ బయాలజీ

**112. ఈ క్రింది వానిలో ఏది శిలాజం (Fossil) ఇంధనం కాదు? ( )**
1) రాయి బొగ్గు 2) పెట్రోలియం
3) కట్టె బొగ్గు 4) సహజ వాయువు

**113. 'ఆబ్‌స్టెట్రిక్స్' దీని చికిత్సకు సంబంధించిన అధ్యయన శాస్త్రం? ( )**
1) క్షయ 2) చర్మవ్యాధులు
3) వైరల్ సంక్రామిక వ్యాధులు
4) గర్భావస్థ మరియు ప్రసవం

**114. క్రిందివాటిలో ఏది ప్రాథమిక రంగు కాదు?**
1) పసుపు పచ్చ 2) నీలిరంగు ( )
3) ఎరుపు 4) ఆకుపచ్చ

**115. ఆహారం విషతుల్యమగుటకు ముఖ్య కారణమేది? ( )**
1) ఎక్కువ కాలం నిలువ ఉంచి పాసిన తిండి పదార్థాలు
2) ఫంగస్ 3) వైరస్ 4) బాక్టీరియా

**116. ప్రఖ్యాత 'స్వర్ణ మందిర్' ఎక్కడ ఉంది? ( )**
1) వారణాసి 2) పాట్నా
3) అమృత్‌సర్ 4) జలంధర్

**117. ఎల్లోరా దేవాలయాల్ని ఏ రాజులు నిర్మించారు? ( )**
1) చాళుక్యులు 2) రాష్ట్రకూటులు
3) పల్లవులు 4) ఆంధ్ర రాజులు

**118. ఎవరి నివాసంలో శ్రీబాగ్ ఒప్పందంపై సంతకాలు జరిగాయి? ( )**
1) కె. వెంకటప్పయ్య
2) ప్రకాశం పంతులు
3) బెజవాడ గోపాల రెడ్డి
4) కాశీనాధుని నాగేశ్వరరావు

**119. ఈ క్రింది వారిలో ఎవరిని ఆధునిక భారత దేశానికి మార్గదర్శిగా భావిస్తారు? ( )**
1) దయానంద సరస్వతి
2) రాజా రామ్మోహన్‌రాయ్
3) గోవింద రానడే 4) అనిబీసెంట్

**120. సుభాష్‌చంద్రబోస్ "ఆజాద్ హింద్ ఫౌజ్" ను ఏర్పరచడానికి గల కారణం ఏమిటి? ( )**
1) బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన 'కమ్యూనల్ అవార్డు' ను వ్యతిరేకించుట
2) భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ యొక్క సైనిక దళంగా పనిచేయడానికి
3) బ్రిటిష్‌వారిపై సశస్త్ర దాడి ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించుటకు
4) బ్రిటిష్‌వారి యుద్ధ ప్రయత్నాలను నిరోధించుటకు

**121. భారతీయ ఆర్థిక ప్రణాళిక యొక్క ధ్యేయం కానిది ఈ క్రింది వానిలో ఏది? ( )**
1) జనాభా పెరుగుదల
2) పారిశ్రామిక అభివృద్ధి
3) ఆర్థిక స్వయం సమృద్ధి
4) ఉద్యోగ అవకాశాల పెంపు

**122. భూసంస్కరణల అమలు ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతినడానికి ప్రముఖ కారణం? ( )**
1) చట్టాల్లోని లోపాలు
2) సరిగా అమలు పరుచక పోవడం
3) రాజకీయ నాయకులకు అమలు చేయాలన్న ధ్యాస లేకపోవడం
4) పైన పేర్కొన్న అన్నీ

**123. 'ఆగ్‌మార్క్' (AGMARK) అనగా. ( )**
1) ఒక గ్రుడ్ల ఉత్పత్తి సహకార సంస్థ
2) ఒక వ్యవసాయదారుల సహకార సంస్థ
3) ఒక నియంత్రణ చేయబడిన వ్యవసాయ మార్కెట్టు
4) గ్రుడ్లు, నెయ్యి, తేనె, ఇత్యాది శ్రేష్టతను తెలియజేయు ఒక గుర్తు

**124. దేనిని ఉద్దేశించి 1997లో గంగా కల్యాణ్ యోజన పథకం ప్రారంభించబడింది? ( )**
1) మంచినీటిని అవసరమైన వారికి అందేటట్లు చూడడం
2) గర్భిణీ స్త్రీలకు సహాయం ఇవ్వడం
3) వెట్టిచాకిరీ నుండి విముక్తి పొందిన వారికి భూములివ్వడం
4) చిన్నకారు రైతులకు నీటివసతి కల్గించడం

**125. పంటల బీమా పథకాలకోసం ఉన్న ఏకైక సంస్థ ఏది? ( )**
1) నేషనల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ
2) జనరల్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్
3) యల్. ఐ. సి
4) నాబార్డ్ (NABARD)

**126. పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో అత్యంత ఆదాయం ప్రభుత్వానికి ఏ పన్ను ద్వారా వస్తుంది? ( )**
1) ఎక్సైజ్ డ్యూటి 2) కస్టమ్స్ డ్యూటి
3) ఆస్తి పన్ను 4) ఆదాయ పన్ను

**127. కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్ట్ ఎక్కడ ఉంది?**
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు ( )
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

**128. ఈ క్రింది వానిలో దేనికి బహుళ జాతి సంస్థల నియంత్రణతో సంబంధం లేదు? ( )**
1) ఆర్థిక మంత్రిత్వ శాఖ
2) కంపెనీ కార్యకలాపాల శాఖ
3) విదేశీ వ్యవహారాల శాఖ
4) రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**129. ఈ క్రింది వాటిలో ఏ దేశంలో రూపాయి మారక ద్రవ్యంగా ఉంది? ( )**
1) మాల్దీవులు 2) భూటాన్
3) మలేషియా 4) సేషల్స్

Prepp
Your Personal Exams Guide

**130. ప్రొఫెసర్ అమర్త్యసేన్ ఎవరు? ( )**
1) ఒక చిత్రకారుడు
2) ఒక సినిమా స్క్రీన్ ప్లే రచయిత
3) ఒక ఆర్థిక శాస్త్రవేత్త
4) శాంతినికేతన్‌లో ఒక ఆచార్యుడు

**131. స్త్రీలకు ఓటింగ్ హక్కును ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రసాదించిన దేశం? ( )**
1) బ్రిటన్ 2) ఇండియా
3) న్యూజీలాండ్ 4) ఆస్ట్రేలియా

**132. తెల్గీ గొటాలా (Scam) దేనికి సంబంధించినది? ( )**
1) స్టాంపు పేపర్లు 2) నకిలీ కరెన్సీ
3) పశుగ్రాసం 4) నకిలీ పాస్‌పోర్టులు

**133. అత్యధికంగా సినిమా హాలులు ఉన్న రాష్ట్రం?**
1) ఆంధ్రప్రదేశ్ 2) పశ్చిమబెంగాల్ ( )
3) ఉత్తరప్రదేశ్ 4) మహారాష్ట్ర

**134. కరణం మల్లేశ్వరి ఏ రంగంలో ప్రసిద్ధిగాంచింది? ( )**
1) హాకీ 2) టెన్నిస్
3) వెయిట్ లిఫ్టింగ్ 4) గోల్ కీపింగ్

**135. 'యాక్సిస్ ఆఫ్ ఈవిల్ (Axis of Evil) అని జార్జ్.డబ్ల్యూ.బుష్ పేర్కొన్న కూటమిలోని దేశం ఏది? ( )**
1) ఇరాన్ 2) ఇరాక్
3) ఉత్తర కొరియా 4) సిరియా

**136. బెస్లాన్ (Beslan) అన్న ప్రాంతం ఇటీవల వార్తలలోని కెక్కడానికి గల కారణం? ( )**
1) అక్కడ పెద్ద భూకంపం వచ్చింది
2) ఆతంకకారులు వీధుల్లో దాడి చేశారు
3) ఒక బడిలోని మొత్తం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆతంకకారులు బందీలుగా పట్టుకోవడం వలన
4) చెచెన్యా ప్రజలు తిరుగుబాటు చేయడం వలన

**137. ఇటీవల కుంభకోణం వార్తలలోకి ఎందుకెక్కింది? ( )**
1) స్కూలు పిల్లల మీద ఆతంకకారులు దాడి చేయడం వలన
2) మంటలు అలముకొని అనేకమంది పసి బడి పిల్లలు సజీవ దహనం కావడం వలన
3) విషాహారం తిని 100 మంది పిల్లలు చనిపోవడం వలన
4) ఘోర భూకంపం రావడం వలన

**138. ప్రఖ్యాతి చెందిన ఔంగ్ సాన్‌సూకి ఏ దేశస్థురాలు? ( )**
1) జపాన్ 2) ఫిలిప్పైన్స్
3) బర్మా (మయన్మార్) 4) దక్షిణకొరియా

**139. అంబాసడర్ కార్లను తయారు చేయు పట్టణం పేరు? ( )**
1) కోల్‌కత్తా 2) ఢిల్లీ
3) బెంగుళూరు 4) ముంబై

**140. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన 'అక్షర దాసోహ' పథకం దేనికోసం ఉద్దేశించబడింది? ( )**
1) అక్షరాస్యత పెంపు
2) బడిలోని మధ్యాహ్న భోజన పథకం
3) స్త్రీలకు అధికారం
4) గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగావకాశాలు

**141. ప్రపంచపు చక్కెర భాండాగారంగా (The sugar Bowl of the World) పేరొందిన దేశమేది? ( )**
1) ఇండియా 2) చైనా
3) యు.ఎస్.ఎ 4) క్యూబా

**142. ఆస్కార్ అవార్డులకు ఎంపిక కాబడిన మొదటి భారతీయ చిత్రం? ( )**
1) లగాన్ 2) మదర్ ఇండియా
3) పథేర్ పాంచాలి 4) దేవదాస్

**143. 2001 జనాభా లెక్కల ప్రకారం, అక్షరాస్యత రేటు ఎక్కువగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతమేది? ( )**
1) చండీగఢ్ 2) లక్షద్వీప్
3) ఢిల్లీ 4) దామన్ మరియు దియు

**144. బంగ్లాదేశ్‌లో గంగా నదిని ఏ పేరుతో పిలుస్తారు? ( )**
1) శ్వేత 2) పద్మ
3) యమున 4) మేఘ్న

**145. ఈ క్రింది వానిలో ఏదీ సరిగా జతపరచలేదు?**
1) హరియాణా - చండీగఢ్ ( )
2) మణిపూర్ - కోహిమా
3) హిమాచల్ ప్రదేశ్ - సిమ్లా
4) ఉత్తరాంచల్ - డెహ్రాడూన్

**146. ఈ క్రింది వానిలో బాగా జత కుదిరిన జంట ఏది ? ( )**
1) కోర్బా బొగ్గు గని .... ఒరిస్సా
2) ఖేత్రి రాగి గని ...... రాజస్థాన్
3) కొడర్మా అభ్రకం (మైకా) గని ... మధ్యప్రదేశ్
4) రాణిగంజ్ బొగ్గుగని ..... బీహార్

**147. ఈ క్రింది వానిలో సరిగా జతకానిదేది?( )**
1) మొట్టమొదటి ఫుట్‌బాల్ క్లబ్ - మోహన్ బగాన్
2) మొట్టమొదటి జాతీయ ప్రొఫెసర్ - సి.వి. రామన్
3) మొట్టమొదటి ఉపప్రధాని - లాల్‌బహదూర్ శాస్త్రి
4 'గ్రామీ' అవార్డు పొందిన మొదటి భారతీయుడు - పండిత్ రవిశంకర్

**148. 2000 సంవత్సరంలో ప్రారంభించబడిన 'సర్వప్రియ' పథకం ముఖ్యోద్దేశ్యం? ( )**
1) స్త్రీ జనోద్ధరణ
2) అత్యవసర వస్తువుల పంపిణీ
3) గిరిజనుల క్షేమం 4) గ్రామీణాభివృద్ధి

**149. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దులు ఎన్ని రాష్ట్రాలతో కలిసి ఉన్నాయి? ( )**
1) 5 రాష్ట్రాలు 2) 6 రాష్ట్రాలు
3) 7 రాష్ట్రాలు 4) 3 రాష్ట్రాలు

**150. ఇండియాలో 50 శాతానికి తక్కువగా అక్షరాస్యత రేటు కలిగిన ఒకే రాష్ట్రం ఏది?**
1) ఉత్తర ప్రదేశ్ 2) బీహార్ ( )
3) రాజస్థాన్ 4) హరియాణా

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 2 | 3) 2 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 4 | 8) 4 | 9) 2 | 10) 4 |
| 11) 3 | 12) 3 | 13) 2 | 14) 2 | 15) 2 |
| 16) 4 | 17) 4 | 18) 2 | 19) 4 | 20) 2 |
| 21) 2 | 22) 3 | 23) 1 | 24) 4 | 25) 3 |
| 26) 1 | 27) 3 | 28) 3 | 29) 1 | 30) 4 |
| 31) 1 | 32) 1 | 33) 3 | 34) 4 | 35) 3 |
| 36) 3 | 37) 2 | 38) 3 | 39) 2 | 40) 4 |
| 41) 2 | 42) 4 | 43) 4 | 44) 3 | 45) 2 |
| 46) 1 | 47) 3 | 48) 4 | 49) 4 | 50) 3 |
| 51) 3 | 52) 4 | 53) 2 | 54) 1 | 55) 1 |
| 56) 2 | 57) 1 | 58) 2 | 59) 1 | 60) 2 |
| 61) 1 | 62) 4 | 63) 4 | 64) 4 | 65) 1 |
| 66) 3 | 67) 2 | 68) 1 | 69) 3 | 70) 3 |
| 71) 2 | 72) 1 | 73) 1 | 74) 3 | 75) 4 |
| 76) 1 | 77) 1 | 78) 2 | 79) 3 | 80) 2 |
| 81) 4 | 82) 3 | 83) 3 | 84) 2 | 85) 4 |
| 86) 2 | 87) 3 | 88) 1 | 89) 2 | 90) 2 |
| 91) 4 | 92) 2 | 93) 3 | 94) 3 | 95) 4 |
| 96) 3 | 97) 3 | 98) 4 | 99) 1 | 100) 4 |
| 101) 4 | 102) 4 | 103) 3 | 104) 4 | 105) 4 |
| 106) 3 | 107) 3 | 108) 1 | 109) 1 | 110) 3 |
| 111) 2 | 112) 3 | 113) 4 | 114) 1 | 115) 1 |
| 116) 3 | 117) 2 | 118) 4 | 119) 2 | 120) 3 |
| 121) 1 | 122) 4 | 123) 4 | 124) 4 | 125) 2 |
| 126) 1 | 127) 4 | 128) 3 | 129) 1 | 130) 3 |
| 131) 3 | 132) 1 | 133) 2 | 134) 3 | 135) 4 |
| 136) 4 | 137) 2 | 138) 3 | 139) 1 | 140) 1 |
| 141) 4 | 142) 2 | 143) 2 | 144) 2 | 145) 2 |
| 146) 2 | 147) 3 | 148) 2 | 149) 1 | 150) 2 |

Prepp Your Personal Exam Guide